
# శుభాభినందనలు



శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి
జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు



శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి





శ్రీ ఎన్. ప్రసన్న కుమార్‌రెడ్డి
ఎమ్మెల్యే, కోవూరు

## శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

T.D.P. నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధి

మనసున్న మంచి మనిషి, మా అందరి ఆరాధ్య దైవం
ఎల్లప్పుడూ చిరునవ్వులు చిందించే

మా **"శీనన్న"**

అత్యంత ప్రతిష్ఠాకరమైన తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా
నియమితులైన శుభసందర్భంలో వారికి మా హృదయపూర్వక శుభాభినందనలు తెలుపుతూ,
భవిష్యత్తులో వారు మరెంతో ఉన్నతిని పొందాలని
మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కట్టంరెడ్డి వెంకట శేషారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

కలిచేటి రఘురామిరెడ్డి,
ప్రాజెక్ట్ డైరెక్టర్

పి.గోపాల్ రెడ్డి
మార్కెటింగ్ డైరెక్టర్

**శ్రీనిధి గ్రూప్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్**

# బాబూ! నీ అంతు చూస్తా

ఆత్మకూరు నియోజక వర్గ పరిధిలోని కలువాయి, అనుమసముద్రం పేటల్లో జరిగిన తెలుగుదేశం పార్టీ కార్య కర్తల సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితోపాటు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్యను నీచాతి నీచంగా తిట్టిపోశారు. కృష్ణయ్య, డాక్టర్ సుందర రామిరెడ్డిలకు ఆత్మకూరులో నాకు టిక్కెట్ రాకుండా చేసే సత్తాలేదు.

## కొమ్మి వీరంగం

ఎన్టీఆర్ హయాం నుంచి పార్టీ ప్రకటించే అభ్యర్థుల మొదటి జాబితాలోనే నాపేరు వుండేది. ఈసారి మొదటి జాబితాలో చంద్రబాబు నాపేరు లేకుండా చేస్తే అతని అంతు చూస్తా. ఆత్మకూరు, రాపూరులలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా. ఉదయగిరి, కావలి నియోజక వర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను ముప్పు తిప్పలుపెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తానన్నారు. తన దయా దాక్షిణ్యాల తోనే నెల్లూరు పార్లమెంటుకు పోటీచేసే అభ్యర్థి గెలుస్తాడని చెప్పారు. ఆత్మకూరులో మళ్లీ ఈసారి కృష్ణయ్య టిక్కెట్ తెచ్చుకొని గెలిస్తే ఆయనకు పాదాభివందనం చేసి రాజకీయాల నుంచి నిష్క్రమిస్తానన్నారు. కృష్ణయ్య నడకలను సైతం స్టేజీపై అనుకరించి గేలిచేశారు.

## ఉపాధ్యాయుడు పద్మయ్యకు సన్మానం

సంగం మండలం కొరిమెర్ల మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి రిటైర్ అయిన వాశిలి పద్మయ్యను గురుపూజోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. మండల కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో మండలాధ్యక్షురాలు సుగుణమ్మ, విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు దుశ్శాలువా కప్పి పద్మయ్యను సన్మానించారు. పద్మయ్య ఉపాధ్యాయునిగానే గాక రంగస్థల నటునిగా కూడా వన్నె కెక్కారని వక్తలు శ్లాఘించారు.

# ఇదో "మామూళ్ల" స్పెషల్ డ్రైవ్

ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతున్న ఆటోలను జీపులను అరికట్టి ఆర్టీసీ ఆదాయాన్ని మెరుగు పరిచేందుకు ఆ శాఖ ఉన్నతాధి కారులు ఆదేశం మేరకు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్న అధికారి లంచాలు మరిగి వాహన చోదకులను ఇబ్బంది పెడుతున్నాడు. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సీటింగ్ పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకొని ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతున్న వాహనాలను ఈ అధికారి నియంత్రించాల్సి వుంది. ఈ పని చేయను ఒక లాఅండ్ ఆర్డర్ ఎస్‌ఐ ఒకరిని డిప్యూటేషన్ మీద ఆర్టీసికి బదలీ చేశారు. ఈ అధికారి గత నెలరోజులుగా ఓజిలి, నాయుడుపేట, దొరవారి సత్రం, సూళ్లూరుపేట, చిట్టమూరు, తడ మండలాల్లో పర్యటిస్తున్నారు. ఎక్కువ మంది ప్రయాణీకులతో వున్న ఆటోలు తారసపడగానే ఆపి 500రూపాయలు నుంచి వెయ్యి రూపాయలవరకు లంచం తీసుకొని వదిలి వేస్తున్నారు. దీనికి నిరాకరించిన ఆటోల డ్రైవర్లను బెదిరించి ఆ వాహనాన్ని ఏదో ఒక పోలీసు స్టేషన్‌లో వుంచడం రెండు మూడు రోజులు వారిని తన వద్దకు తిప్పుకొని అనంతరం 300 రూపాయలు పెనాల్టీ కట్టించి, అదనంగా మరో రెండు వందల రూపాయలు తీసుకొని వదిలి వేస్తున్నారు. నిరుద్యోగ యువత బ్యాంకు రుణాలు ద్వారా, సిఎంఇవై గ్రూపుల ద్వారా, పిఎంఆర్‌వైల ద్వారా రుణాలు పొంది ఆటోలు కొనుగోలు చేసి తద్వారా జీవనం సాగిస్తు

తొరవ 11వపేజీలో

# చెంబులో 'రవ్వ ఏమైందో?


చేజర్ల మండలం ఏటూరు గ్రామంలో ఈ నెల మొదటి వారంలో పొలాల్లో దొరికిన గుప్త నిధిలోని రాగి చెంబులో వున్నట్లు చెబుతున్న విలువైన వజ్రం ఏమైపోయి వుంటుందని ఆసక్తికరమైన చర్చ జరుగుతున్నది. ఈ కేసులోని ముగ్గురు నిందితుల్లో ఒకడైన వై. వేణయ్య పోలీసుల విచారణలో రాగి చెంబులో విలువైన తెల్లటి వజ్రం దొరికిందని దాన్ని గాలిపాళెం వెళ్లే దారిలో ఒకచోట రహస్యంగా దాచి వుంచానని చెప్పాడు. ఈ చోటు చూపిస్తానంటూ పోలీస్ జీపులో వెళ్లి ఆదూరుపల్లి వద్ద పోలీసులను కొట్టి, కొరికి గాయపర్చాడు. ఇతని ఆగడాలు భరించలేక నిందితుడిని పోలీసులు కోర్టులో హాజరు పర్చారు. పొలాల్లో రాగి చెంబులో కిలో బంగారం వున్నట్లు బయట చెబుతుండగా, పోలీసులు మాత్రం 250గ్రాములే నంటున్నారు. మరి చెంబులో వున్నట్లు చెబుతున్న వజ్రం ఏమయ్యిందో అర్థం కావడం లేదు.

## కీచక హెడ్మాష్టర్

ఆత్మకూరు మండలం దేపూరు గ్రామంలోని ఒక స్కూల్‌లోని హెడ్మాష్టర్, మహిళా టీచర్లను రకరకాలుగా వేధించడం తోపాటు, పాఠశాల లోని పిల్లలను సైతం ఇబ్బందులు పెడుతున్నాడు. అప్పుడప్పుడు స్కూల్‌కు వచ్చే ఈ హెడ్మాష్టర్ స్కూలు పిల్లల చేత బంకుల్లో గుట్కాలు తెప్పించుకొని తిని స్కూల్‌లోని మహిళా టీచర్లను రకరకాలుగా వేధించేవాడట. కొన్నాళ్లు సర్దుకపోయిన టీచర్లు ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్, విద్యాకమిటీ ఛైర్మన్‌కు చెప్పారు. వారు హెడ్మాష్టర్‌ను పద్ధతి మార్చుకోమన్నా ఆయన ససేమిరా అన్నాడట. మంగళవారం స్కూల్ గేటు మూసేసి

తొరవ 11వపేజీలో


# తృతీయ వర్థంతి



కీ॥శే॥ శ్రీ జక్కా రంగారెడ్డి

(మరణం : 18-09-2000)

మహనీయుని దివ్యస్మృతికి మా భాష్పాంజలి.

జక్కా కామేశ్వరమ్మ (భార్య)

కుమారులు

జక్కా రాధాకృష్ణారెడ్డి - జక్కా కోదండరామిరెడ్డి

జక్కా శ్రీనివాసులురెడ్డి - జక్కా శివనారాయణరెడ్డి

మరియు

కుటుంబ సభ్యులు

## జక్కా రంగారెడ్డి స్మారక కళాపీఠం, పద్యనాటక పోటీలు

జక్కా రంగారెడ్డిగారి తృతీయ వర్థంతి సందర్భంగా


సెప్టెంబర్ 15వ తేదీనుండి 17వ తేదీవరకు

పద్యనాటక పోటీలు

నెల్లూరు టౌన్‌హాల్‌లో నిర్వహించబడుతాయి.

ముగింపు సభ 18వ తేదీ జరుగును.

అందరూ ఆహ్వానితులే



రాజ్యసభ సభ్యులు... ఏఐసిసి కార్యదర్శి... కళాబంధు

**డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి** గారి షష్టి పూర్తి శుభ సందర్భంగా

# సర్వ ధర్మ సమ భావన

# సమ్మేళనమ్

**17 సెప్టెంబర్ 2003, సా॥ 5గం. విశాఖపట్నం: గురజాడ కళాక్షేత్రంలో**

హిందూ.. ముస్లిం.. క్రైస్తవ.. సిక్కు మతాధిపతులు... పీఠాధిపతులు ఒకే వేదికపై నుంచి ముక్తకంఠంతో ఇచ్చే మహోన్నత సందేశం వినండి. మహాత్ములను సందర్శించండి. ఈ సభలో అతిరథ మహారథులు, రాజకీయ, సినీనాయకులు, వివిధ సెక్యులర్ పార్టీల నేతలు పాల్గొంటారు.

**దేశ చరిత్రలో ప్రప్రథమంగా, అత్యంత ప్రతిష్టాకరంగా, నభూతో నభవిష్యతి అన్న తీరులో జరుగనున్న ఈ మహా సమ్మేళనంలో తమ అమూల్య ఆధ్యాత్మిక సందేశం అందించబోతున్న మహాత్ములు...**

పరమ పూజనీయ **శ్రీశ్రీ 1008 సుష్మేంద్ర తీర్థ శ్రీపాదులవారు**
పీఠాధిపతి, శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం, మంత్రాలయం

పరమ పూజనీయ జగద్గురు శంకరాచార్య శ్రీ శారదా పీఠాధిపతి (విశాఖ)
**శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామీజీ**

**షాహి ఇమామ్ హజరత్ ములానా సయ్యద్ అహ్మద్ బుఖారి,**
జుమా మసీద్, ఢిల్లీ

**ఆర్చ్‌బిషప్ పెడ్రో లోపెజ్ క్వింటానా**
(రిప్రజంటేటివ్ ఆఫ్ పోప్ జాన్ పాల్-II హోలి ఫాదర్ ఆఫ్ వాటికన్)

**సంత్ బాబా రతన్ సింగ్‌జీ**
గురుద్వార్, నాన్‌దేడ్

ఈ సందర్భంగా జరిగే వేడుకలో ఈ క్రింది ముఖ్యఅతిథులు, విశిష్ట అతిథులు తమ శుభాకాంక్షలు అందజేస్తారు.

**శ్రీ శివరాజ్‌పాటిల్**, ఎమ్పీ, మాజీ స్పీకర్ లోక్‌సభ
**శ్రీ ఆర్.కె.ధావన్**, మాజీ కేంద్రమంత్రి
**శ్రీ కె.నట్వర్ సింగ్**, ఎమ్పీ, మాజీ కేంద్రమంత్రి
**శ్రీ గులాం నబీ అజాద్**, మాజీ కేంద్రమంత్రి
**శ్రీ విలాస్‌రావ్ దేశ్‌ముఖ్**, మాజీ ముఖ్యమంత్రి మహారాష్ట్ర
**శ్రీ వాయిలార్ రవి**, ఎమ్పీ, జనరల్ సెక్రటరీ, ఏఐసిసి
**శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షి**, మాజీ కేంద్రమంత్రి
**శ్రీ సునీల్ దత్**, ఎమ్పీ
**శ్రీ ఎస్.జైపాల్‌రెడ్డి**, ఎమ్పీ, మాజీ కేంద్రమంత్రి

**శ్రీ అనిల్ శాస్త్రి**, సెక్రటరీ, ఏఐసిసి
**శ్రీ లాలూప్రసాద్ యాదవ్**, మాజీ ముఖ్యమంత్రి, బీహార్
**శ్రీ ఎన్.జనార్ధన్‌రెడ్డి**, ఎమ్పీ, మాజీ ముఖ్యమంత్రి, ఆం.ప్ర
**శ్రీ ఎన్.భాస్కర్‌రావు**, మాజీ ముఖ్యమంత్రి, ఆం.ప్ర.
**శ్రీ ఎం.సత్యనారాయణరావు**, మాజీ పిసిసి అధ్యక్షుడు
**శ్రీ డి.శ్రీనివాస్**, పిసిసి అధ్యక్షుడు, ఆం.ప్ర.
**శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి**, సిఎల్పీ లీడర్
**డా॥ దాసరి నారాయణరావు**, ఎమ్పీ, వైస్‌ప్రెసిడెంట్-ఏఐసిసి
**డా॥ ఎం.మోహన్‌బాబు**, మాజీ ఎమ్పీ మరియు సినీనటుడు
**డా॥ జయప్రద**, మాజీ ఎమ్పీ మరియు సినీనటి

**17 సెప్టెంబర్ 2003 సాయంత్రం 5 గంటలకు, గురజాడ కళాక్షేత్రం, విశాఖపట్నంలో జరిగే ఈ కార్యక్రమానికి మిమ్ములను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.**

**-సుబ్బరామిరెడ్డి కళాపీఠం**, విశాఖపట్నం

ఇదే సందర్భంగా ఉదయం 9 గంటలకు కళా భారతి ఆడిటోరియం, విశాఖపట్నం నందు ప్రముఖ ఆధ్యాత్మిక గురువులకు గౌరవ పురస్కారాలు అందజేయడం జరుగుతుంది.
దక్షిణ భారత ప్రముఖ సినీనటుడు శ్రీ రజనీకాంత్ ప్రత్యేక అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.



శ్రీ సుష్మేంద్ర తీర్థ శ్రీపాదులవారు
పీఠాధిపతులు,
శ్రీ రాఘవేంద్రస్వామి మఠం,
మంత్రాలయం



శ్రీ ఇమామ్ హజరత్ ములానా
సయ్యద్ అహ్మద్ బుఖారి
జుమా మసీదు, ఢిల్లీ



శ్రీ సంత్‌బాబా రతన్ సింగ్‌జి
గురుద్వార్, నాన్‌దేడ్



పెడ్రో లోపెజ్ క్వింటానా
రిప్రజంటేటివ్ ఆఫ్ పోప్ జాన్
పాల్-II హోలి ఫాదర్ ఆఫ్ వాటికన్
ఆర్చిబిషప్



శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర
జగద్గురు శంకరాచార్య
శ్రీ శారదా పీఠాధిపతి, (విశాఖ)

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.